మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

బుధవారం 6 డిసెంబర్ 2023 పేజీలు 08

# సీఎంగా రేవంత్‌ను ప్రకటించడంపై హర్షం



గోపాలపేట మేజర్ న్యూస్ :

పాలమూరు ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డిని రాష్ట్ర ముఖ్య మంత్రిగా ఏ ఐ సి సి ప్రకటించడం పట్ల వనపర్తి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొంకి వెంకటేష్ టౌన్ అధ్యక్షుడు శివన్న సుధాకర్ రావు హర్షం ప్రకటించారు అంతేగాక వనపర్తి జిల్లాలోని అధ్యక్షులు నాయకులు సంతోషం వ్యక్తం చేశారు ఈ సందర్భంగాసోనియా గాంధీకి రాహుల్ గాంధీకి ఖర్గే కేసి వేణుగోపాల్ కు గోపాలపేట మండలంలో కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా మండల కేంద్రంలో టపాకాయలు కాల్చి సంతోషం వ్యక్తం చేశారు.

# రైతుబంధు అధ్యక్షుడు గోపాల్ యాదవ్ రాజీనామా



మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :

మహబూబ్‌నగర్ జిల్లా రైతుబంధు అధ్యక్షుడు గోపాల్ యాదవ్ తన పదవికి రాజీనామా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో నామినేటెడ్ పోస్ట్‌లో కొనసాగుతున్న గోపాల్ యాదవ్ ఎట్టకేలకు తన పదవికి రాజీనామా చేస్తూ జిల్లా కలెక్టర్ రవి నాయక్‌కు రాజీనామ పత్రం అందజేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన గోపాల్ యాదవ్ మున్సిపల్ చైర్మన్ పదవిని ఆశించారు. టిఆర్‌యస్‌లో చేరితే పదవి వస్తుందని భావించి ఆ పార్టీలో చేరినట్లు తెలుస్తుంది. అయితే టిఆర్‌యస్‌లో మంత్రి శ్రీనివాస్ గౌడ్ సహకారంతో రైతుబంధు జిల్లా అధ్యక్షుడుగా పదవి చేపట్టారు. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గోపాల్ యాదవ్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు సంపూర్ణ సహకారం అందించిన మంత్రి శ్రీనివాస్ గౌడ్ జిల్లా కలెక్టర్, రైతుబంధు డైరక్టర్లు మండల అధ్యక్షులు, క్లస్టర్ అధ్యక్షులు, వ్యవసాయ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# డాక్టర్ వంశీకృష్ణకు రాజకీయ జీవితాన్నిచ్చిన అచ్చంపేట

**-ఎమ్మెల్యేగా గెలుపుతో ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెర**

**-రికార్డు స్థాయిలో 49326 ఓట్లు- అచ్చంపేట చరిత్రలో అత్యధిక మెజార్టీతో గెలుపు**

5లో

# ప్రజా తీర్పును గౌరవిస్తాం..!

▸▸ కార్యకర్తలు ఎవరూ అధైర్య పడవద్దు.. ▸▸ ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజం ▸▸ పదవి ఉన్నా లేకున్నా.. మన నాయకుడు సేవలో ముందుంటడు ▸▸ కార్యకర్తలు, నాయకులు సంయమనం పాటించాలి.. ▸▸ డిసిఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి



రాజాపూర్, మేజర్ న్యూస్ : ప్రజాస్వామ్య దేశంలో ప్రజల తీర్పే అంతిమమని, ప్రజా తీర్పును గౌరవిస్తున్నామని డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలన్నాక గెలుపోటములు సహజమని, కార్యకర్తలు నాయకులు ఎవరూ అదైర్య పడవద్దన్నారు. జడ్చర్ల నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు అధికార పక్షానికి ఎప్పుడు సహకరిస్తామన్నారు. పదవి ఉన్నా లేకున్నా జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే, అభివృద్ధి ప్రధాత లక్ష్మారెడ్డి ప్రజలకు సేవ చేసేందుకు ముందు వరుసలో ఉంటారన్నారు. రెండుసార్లు జడ్చర్ల ఎమ్మెల్యేగా లక్ష్మారెడ్డిని గెలిపించి జడ్చర్ల నియోజకవర్గ అభివృద్ధికి సహకరించిన వారందరికీ మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళినప్పుడు మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని చాలా ఆప్యాయంగా ఆదరించారని ఆయన గుర్తు చేశారు. కార్యకర్తలు నాయకులు సంయమనంతో ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యకర్తల సమావేశంలో జడ్పిటిసి సభ్యులు మోహన్ నాయక్, జడ్చర్ల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ భర్త రామ్మోహన్, భారత రాష్ట్ర సమితి రాజాపూర్ మండల అధ్యక్షులు మేకల శ్రీశైలం యాదవ్, రాజాపూర్ ఎంపీపీ సుశీల భర్త రమేష్ నాయక్, రాజాపూర్ సర్పంచ్ కప్పెరి బచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింలు, ఆనంద్ గౌడ్, తిరుమలాపూర్ సర్పంచ్ మహేశ్వరి భర్త మహిపాల్ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# కాంగ్రెస్ గెలుపు కొత్తకోట మండలానికి ఇదొక్క మైలురాయి


**కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు పల్లెపాగు ప్రశాంత్**




కొత్తకోట మేజర్ న్యూస్ : కాంగ్రెస్ గెలుపు కొత్తకోట మండలానికి ఇదొక్క మైలురాయి అని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు పల్లెపాగు ప్రశాంత్ అన్నారు. మంగళవారం కొత్తకోట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కొత్తకోట మండల అధ్యక్షుడు నగరపు బీచుపల్లి యాదవ్ అధ్యక్షతన కార్యక్రమంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినకాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు పల్లెపాగు ప్రశాంత్ మాట్లాడుతూ దేవరకద్ర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు శ్రమించి కష్టపడి పనిచేసి, గెలుపుకోసం కారకులైన ప్రతీ కార్యకర్తలకుకృతజ్ఞతలుతెలియజేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను కొత్తకోట మండలంలోఉన్నాగ్రామాలనాయకులు, పట్టణంలో ఉన్నా నాయకులు, జిఎంఆర్ గెలుపు దిశగా ప్రచారం నిర్వహించి గెలిపించిన్నందుకు కొత్తకోట మండలానికి ఇదొక్క మైలురాయిగా చెప్పవచ్చని అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, చొరవ చూపి ఓటర్ మహాశయులను కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసేలా అన్నీ విధాలుగా శ్రమించారన్నారు. డిసెంబర్ మూడవ తారీకు వచ్చిన ఫలితాలలో గెలిచిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి విజయం కోసం పోరాటం చేసిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ. జితేందర్ రెడ్డి , కొత్తకోట పట్టణ అధ్యక్షులు పి. అరుణ శ్రీనివాసులు, కృష్ణారెడ్డి, గొల్ల బాబు, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, జెసిబి రాములు, సత్యారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వేముల శ్రీనివాస్ రెడ్డి, దువ్వాడ బాలస్వామి, లతీఫ్, పెంటన్న ,మిస్సేక్ , మాసన్న, గుంత రమణ, విశ్వనాథం పాల్గొన్నారు.

# నైతిక విజయం మనదే జలంధర్ రెడ్డి

▸▸ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా... ▸▸ కార్యకర్తలు నిరాశ చెందవద్దు.. ▸▸ రెట్టింపు స్థాయిలో కష్టపడి ముందుకు సాగుదాం.. ▸▸ కార్యకర్తల శ్రమతోనే రికార్డు స్థాయి ఓట్లు సాధించాం



మక్తల్ రూరల్ మేజర్ న్యూస్ మక్తల్ నియోజకవర్గంలో జరిగిన శాసనసభ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ నైతిక విజయం సాధించిందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్యే అభ్యర్థి మాదిరెడ్డి జలంధర్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ అత్యద్భుతమైన శక్తి ప్రదర్శించిందని పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం మాదిరెడ్డి జలంధర్ రెడ్డి ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన శాసనసభ ఎన్నికలలో దాదాపు 46 వేల ఓట్లు సాధించిన అతి కొద్దిమంది భారతీయ జనతా పార్టీ అభ్యర్థులలో తాను ఒకడినని గర్వంగా చెప్పారు. అనేక కుట్రలు, కుతంత్రాలను ఛేదించి, కార్య క్షేత్రంలో కార్యకర్తలు చెమటోడ్చారని అన్నారు. తాను సాధించిన 46 వేల ఓట్లలో ప్రతి భారతీయ జనతా పార్టీ నేతలు, కార్యకర్తల చెమట దాగి ఉందని ఆయన గర్వంగా చెప్పారు.ఈ సందర్భంగా పార్టీ కోసం నిర్విరామంగా పనిచేసిన నేతలు, కార్యకర్తలు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ ఎన్నికలలో ఓటమి చెందినా నిరాశ చెందవద్దని బీజేపీ కార్యకర్తలకు జలంధర్ రెడ్డి ధైర్యం చెప్పారు. రాబోయే రోజులలో రెట్టింపు ఉత్సాహంతో కార్యకర్తలంతా కష్టపడాలన్నారు. ప్రతినిత్యం తాను కార్య కర్తలకు అండగా ఉంటానని.. నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ కార్య కర్తకు ఏ ఆపద వచ్చినా ఆదుకుంటానని అయన భరోసా ఇచ్చారు. అదేవిధంగా మక్తల్ లో గెలిచిన శాసనసభ్యులు శ్రీహరికి శుభాకాంక్షలు తెలియ జేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చలని ఆయన అన్నారు.

# ఎమ్మెల్యే కాలె యాదయ్యకు అభినందనల వెల్లువ...



## -హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా కాలె యాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 5) : అసెంబ్లీ ఎన్నికల్లో చేవెళ్ల ఎమ్మెల్యేగా గెలుపొందిన కాలె యాదయ్యకు మండలంలోని బీఆర్‌ఎస్ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, అభిమానులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు, శాలువాలు, పూలమాలలు వేసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... బీఆర్‌ఎస్ నాయకులు నా వెంటే ఉండి నా గెలుపుకు కృషి చేశారని, కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఏ సమస్య ఉన్న ప్రజలు తనను సంప్రదించాలని సూచించారు. హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా నాకు అవకాశం ఇచ్చిన చేవెళ్ల నియోజకవర్గ ప్రజలను ఎప్పటికి మార్చిపోలేనని, ఈ ప్రాంత ప్రజలకు రుణపడి ఉంటానని, వారికి ఎల్లావేళాల అందుబాటులో ఉంటానని తెలిసారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్ మిట్ట వెంకట్‌రంగారెడ్డి, బ్యాగరి నర్సింలు, సర్పంచ్ మల్లారెడ్డి, డైరెక్టర్ వెంకటేష్, నాయకులు మద్దెల చింటూ, దర్శన్, మధుసూదన్‌రెడ్డి, రాము చేవెళ్ల, తల్లారం, పామెన, దామరిగిద్ద తదితర గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ఎన్నిక హర్షదాయకం

**-అక్రమకేసులు,అనేక అగచాట్ల మధ్య రాష్ట్రంలో కాంగ్రెస్‌కు పునరుజ్జీవం పోసిన ధీశాలీ రేవంత్ -రాష్ట్రవ్యాప్తంగా 64స్థానాల్లో కాంగ్రెస్ విజయం వెనుక రేవంత్‌రెడ్డి కృషి వుంది**

**-సి.ఎల్పీ నేతగా, సి.ఎంగా రేవంత్‌రెడ్డి ఎన్నిక హర్షధాయకం :యూత్ కాంగ్రెస్ మాడ్గుల మండల అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 05): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా టిపిసిసి చీఫ్ ఎనుముల రేవంత్‌రెడ్డే అన్నివిధాలుగా సమర్థులని, ఏఐసిసి అధిష్టానం సూచనమేరకు ఆయనను కాంగ్రెస్ లెజిస్ట్రేచర్ పార్టీ నేతగా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా పార్టీ ఎమ్మెల్యేలంతా ఎన్నుకోవడం హర్షదాయకమని యువజన కాంగ్రెస్ మాడ్గుల మండల అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్ అన్నారు. అక్రమ కేసులు, జైలు జీవితం వంటి అనేక అగచాట్లను నిలదొక్కుకుని తెలంగాణలో కాంగ్రెస్‌కు పునరుజ్జీవం పోసిన ధీశాలి రేవంత్‌రెడ్డి అని ఆయన కొనియాడారు. మాడ్గుల మండలం ఇర్విన్‌లో దళపతిగౌడ్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 64మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలుగా గెలుపొందడంలో రేవంత్‌రెడ్డి కృషి ఎంతగానో దాగివుందన్నారు. మాడ్గుల మండల అల్లుడైన రేవంత్‌రెడ్డికి ముఖ్యమంత్రిగా అవకాశం దక్కడం మండల ప్రజలందరికి గర్వకారణమని దళపతిగౌడ్ పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ద్వారా రాబోవు రోజుల్లో మాడ్గుల మండలంతో పాటు కల్వకుర్తి నియోజకవర్గం గతంలో ఎన్నడులేని విధంగా అభివృద్ధి చెందుతుందని దళపతిగౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

## వీర్లపల్లి శంకర్‌కు క్యాబినెట్ హెూదా కల్పించాలి

**బిసిసెల్ మండల అధ్యక్షులు మంత్రిమల్లేష్**



కొందుర్గు, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 5 ) : షాద్‌నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్‌కు రాష్ట్ర క్యాబినెట్‌లు మంత్రి పదవి కల్పిందుకు అధిష్టానం కృషిచేయాలని కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ బిసిసెల్ అధ్యక్షులు మల్లేష్ కోరారు. మంగళవారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ... షాద్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని అట్టడుగు స్థాయినుండి ఎమ్మెల్యే స్థాయికి తీసుకవచ్చారని, మంత్రి పదవి కల్పించెందుకు కాంగ్రెస్ పార్టీ అధిస్థానం కృషి చేయాలని పెర్కోన్నారు. గ్రామీణ స్థాయినుండి మండల స్థాయివరకు పార్టీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ గత ప్రభుత్వంపై అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకవచ్చారంటే కేవలం వీర్లపల్లి శంకర్‌తోనే సాధ్యం అయ్యిందని వివరించారు. బడుగు బలహీన వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తూ ప్రజలందరిని ఏకదాటిపై తీసుకవచ్చిన ఏకైక వ్యక్తి శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలని పేర్కోన్నారు.

## సబితాఇంద్రారెడ్డి శుభాకాంక్షలు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 05): మహేశ్వరం నియోజకవర్గంలో మాజీ మంత్రి, శాసన సభ్యురాలు సబితాఇంద్రారెడ్డి బీఆర్‌ఎస్ పార్టీ నుండి భారీ మెజార్టీతో విజయం సాధించారు. మహేశ్వరం,కందుకూరు రూరల్ సోషల్ మీడియా కన్వీనర్ కాకి రవి ముదిరాజ్ మంగళవారం ఆమె నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# జనాభా అధికంగా ఉన్న మాదిగలకే ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలి..

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :తెలంగాణ ముఖ్యమంత్రి పదవిని తమ మాదిగ సామాజిక వర్గానికి చెందిన నాయకునికి ఇవ్వాలని మాదిగ సంఘాల యునైటెడ్ ఫ్రంట్ చేసి నాయకులు కొక్కెర భూమన్న మాదిగ, ఇటుక రాజు మాదిగలు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం బషీర్బాగ్ లోని దేశో ద్ధారక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాదిగ సంఘాల నేత లతో కలిసి మాట్లాడారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీల పై మాట తప్పితే మాది గలందరం తీరగబడతామని హెచ్చరించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి పదవి ఇస్తామని దళితులను మోసం చేసినందున, కాంగ్రెస్ ప్రభుత్వం డిప్యూటీ ముఖ్యమంత్రి కాకుండా, ముఖ్యమంత్రినే దళితులకు ఇవ్వాలని కోరారు. గత 30 ఏండ్లుగా ఎస్సి వర్గకరణ కోసం పోరాడుతున్న తమ ప్రధాన డిమాండ్ పై మొదటి అసెంబ్లీ సమావేశం లో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరారు. అఖిలపక్షంతో కాబోయే కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లి, ప్రధాని మోడీపై ఒత్తిడి తేవాలని అన్నారు. రేవంత్ రెడ్డి చేవెళ్ల సభలో ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ ఆధారంగా ఎస్సీల రిజర్వేషన్ను 18% నికి పెంచాలని చెప్పారు. మాదిగ ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి దళితులను అభివృద్ధి చేయాలని అన్నారు.

## ప్రజాసేవ చేసే నాయకుడికే పట్టం కట్టిన ప్రజలు

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు శుభాకాంక్షలు**



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 05):రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు బీఆర్ఎస్ నాయకుడు సంకూరి జయప్రకాష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు మంగళవారం కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి, శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు. ఓటమి ఎరుగని నాయకుడిగా, ప్రజా నాయకుడిగా పేరొందిన ప్రకాష్ గౌడ్ ఇంటి వద్ద రెండు రోజులుగా కోలాహలం నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...తన విజయానికి కృషి చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రకాష్ గౌడ్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రాజేంద్రనగర్ నియోజక వర్గంలోని ఏ నాయకుడికి ఇవ్వని అపూర్వ మెజార్టీని అందించి నన్ను ఆశీర్వదించారని, రానున్న ఐదేళ్ల కాలంలో మరిన్ని అభివృద్ధి పనులు చేసుకుంటూ నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. నాకు ఇంతటి భారీ మెజార్టీని అందించిన రాజేంద్రనగర్ ప్రజల రుణం జన్మలో తీర్చుకోలేనిదన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో గద్దె సుధాకర్, సంకురి శ్రీకాంత్, అంజి , పాము చంద్రశేఖర్, కిషోర్, రంగ రవి , అనుదీప్ గౌడ్, గోవింద్ తదితరులు ఉన్నారు.

# ఓటమి ఎరుగని నేత సబితమ్మ

**-అహర్నిశలు ప్రజల కోసం పనిచేసే నాయకురాలు -మహేశ్వరంలో ఘన విజయం సాధించిన సబిత రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన యంజల అర్జున్**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్05):ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఓటమి ఎరుగని నేతగా సబితమ్మ గుర్తింపు పొందారని, మహేశ్వరంలో అహర్నిశలు కష్టపడి అనేక అభివృద్ధి పనులు చేసి ప్రజల మన్ననలు పొందిన నేత పి సబితా ఇంద్రారెడ్డి అని అన్నారు జల్ పల్లి యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజల అర్జున్. మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఘన విజయం సాధించిన సందర్భంగా మంగళవారం సబితా ఇంద్రారెడ్డినీ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ.మహేశ్వరంలో అనేక అభివృద్ధి పనులు చేసి ప్రజల మన్ననలు పొందారని సబితమ్మకు ఓటమి లేదని అన్నారు.అభివృద్ధి ప్రదాతకే ప్రజలు పట్టం కట్టారని అన్నారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్ నాయక్, బలగం సిద్దు, గంగా నాయక్, వీరేశం, బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సబితాఇంద్రారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన చేవెళ్ల నాయకులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 5) : బీఆర్‌ఎస్ పార్టీ నుంచి మహేశ్వరం ఎమ్మెల్యేగా గెలుపొందిన పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డిని మంగళవారం డీసీఎంఎస్ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, ఊరెళ్ల సర్పంచ్ ఎండీ జహంగీర్, దామరిగిద్ద సర్పంచ్ వెంకటేశంగుప్తా, కమ్మెట మాజీ సర్పంచ్ హన్మంత్‌రెడ్డి, ముడిమ్యాల సోసైటి డైరెక్టర్ మాధవ్‌రెడ్డి, మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# జనాభా అధికంగా ఉన్న మాదిగలకే ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలి..

## మాదిగ సంఘాల యునైటెడ్ ఫ్రంట్ జేఏసీ నాయకుల డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :తెలంగాణ ముఖ్యమంత్రి పదవిని తమ మాదిగ సామాజిక వర్గానికి చెందిన నాయకునికి ఇవ్వాలని మాదిగ సంఘాల యునైటెడ్ ఫ్రంట్ చేసి నాయకులు కొక్కెర భూమన్న మాదిగ, ఇటుక రాజు మాదిగలు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం బషీర్బాగ్ లోని దేశోద్ధారక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాదిగ సంఘాల నేతలతో కలిసి మాట్లాడారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీల పై మాట తప్పితే మాదిగలందరం తీరగబడతామని హెచ్చరించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి పదవి ఇస్తామని దళితులను మోసం చేసినందున, కాంగ్రెస్ ప్రభుత్వం డిప్యూటీ ముఖ్యమంత్రి కాకుండా, ముఖ్యమంత్రినే దళితులకు ఇవ్వాలని కోరారు. గత 30 ఏండ్లుగా ఎస్సి వర్గకరణ కోసం పోరాడుతున్న తమ ప్రధాన డిమాండ్ పై మొదటి అసెంబ్లీ సమావేశం లో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరారు. అఖిలపక్షంతో కాబోయే కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లి, ప్రధాని మోడీపై ఒత్తిడి తేవాలని అన్నారు. రేవంత్ రెడ్డి చేవెళ్ల సభలో ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ ఆధారంగా ఎస్సీల రిజర్వేషన్ను 18% నికి పెంచాలని చెప్పారు. మాదిగ ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి దళితులను అభివృద్ధి చేయాలని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు రూ. 10లక్షలకు బదులు తమ హామీ అయిన 12 లక్షల ను వెంటనే అమలు పర చాలని విజ్ఞప్తి చేశారు. ఆరు గ్యారెంటీలను తక్షణమే ప్రజలకు అందజే యాలని అన్నారు. గత ప్రభుత్వం మాదిగలను క్షోభకు గురిచేసిందని గుర్తు చేశారు.ఈ ప్రభుత్వమైనా తమకు సముచిత స్థానం కల్పించాలని కోరారు. మాదిగ జాతి ఎక్కువగా ఉన్న పారిశుద్ధ్య కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు జన్ను కనకరాజు, అధ్యక్షులు వేముల బలరాం, కార్యదర్శి జెర్రిపోతుల శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎలక్ట్రానిక్ మీడియా ఇన్చార్జ్ ఇటుక గోపి, నాయ కులు బాల మల్లేష్ మాదిగ ,అక్కన్నపల్లి శ్రీనివాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు .

# దేవిరెడ్డి గెలుపును హర్షిస్తూ వైదేహినగర్ సాయిబాబా దేవాలయంలో పోగుల రాంబాబు ప్రత్యే పూజలు

## 108 కొబ్బరి కాయలు కొట్టి మొక్కు తీర్చుకున్న పోగుల





వనస్థలిపురం,మేజర్న్యూస్ఃతెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఎల్బీనగర్ నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోగుల రాంబాబు ఆద్వర్యలలో వైదేహినగర్ సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద స్వామి వారికి 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు పోగుల. అనంతరం కాలనీ వాసులు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకొని సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పోగుల రాంబాబు మాట్లాడుతూ వైదేహినగర్ నార్త్, సౌత్ కాలనీల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్రెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. కాలనీలో ప్రధానంగా ఉన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించారని, కాలనీల అభివృద్ధి ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే ప్రజా నాయకుడు దేవిరెడ్డి అని అలాంటి నాయకుడిని ప్రజలు తిరిగి గెలిపించుకోవడం బాధ్యతగా స్వీకరించారన్నారు. కాలనీల వాసులు ఎలాంటి సమస్య ఉన్నా కూడా సుధీర్రెడ్డి దగ్గరకు వెళితే సమస్య పరిష్కారం అవుతుందనే ధీమా ప్రతి ఒక్కరిలో ఉంటుందని ఆ విధంగా ఎమ్మెల్యే తన వంతు పని చేశారన్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేసే నాయకుడు గెలవడం పట్ల కాలనీల వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, ప్రజా నాయకుడు దేవిరెడ్డి నేతృత్వంలో ఎల్బీనగర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఈ సందర్భంగా పోగుల రాంబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు రాజేందర్రెడ్డి, శ్రీనివాస్, నాగరాజ్, వేణుగోపాల్, లక్ష్మినారాయణ, ప్రసాద్, ఆదిత్య, రామిరెడ్డి, మూర్తి, శేషారెడ్డి, రాధాకృష్ణమూర్తి, శ్రీనివాసరావు, నాగేశ్వర్రావు, మాధవరావు, మురళీధర్, బ్రహ్మారెడ్డి, రాజన్, కృష్ణకుమారి, శివమ్మ, నాగమణి, అనిత తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తున్న కాంగ్రెస్ పార్టీ

## బిసి సీఎం సాధన సమితి అధ్యక్షులు ప్రొ.గాలి వినోద్ కుమార్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఎన్నికల్లో సామాజిక న్యాయం అంటూ ఊదరగొట్టిన కాంగ్రెస్ పార్టీ ,అధికారంలోకి వచ్చాక సామాజిక న్యాయానికి తూట్లు పొడిచేలా ప్రవర్తించడం అమానుషమని బీసీ సీఎం సాధన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ ,లాయర్స్ ఫోరం సోషల్ జస్టిస్ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ యాదవులు ధ్వజమెత్తారు. మంగళవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో వీరు మాట్లాడుతూ... తెలంగాణలో సామాజిక న్యాయం వర్ధిల్లాలి అంటే అధిక జనాభా ఉన్న దళితులను ముఖ్యమంత్రి చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనారిటీలు తెలంగాణలో డిప్యూటీ సీఎం లకే అర్హులా, వారు సీఎంలు కాకూడదా అని కాంగ్రెస్ నాయకత్వాన్ని ప్రశ్నించారు . ఇన్ని రోజులు కేసీఆర్ దళితున్ని సీఎం చేస్తానని మోసం చేసిండని ప్రచారం చేసిన మీరు, ఈరోజు అధికారంలోకి వచ్చాక రెడ్లు మాత్రమే గుర్తొస్తున్నారని ఆవేదన చెందారు. 5 శాతం జనాభా ఉన్న రెడ్లు ముఖ్యమంత్రి అయితే సామాజిక న్యాయం జరిగినట్ట అని అన్నారు. తెలంగాణలో 43 మంది 5 శాతం జనాభా ఉన్న రెడ్లు గెలిచారు. 52 శాతం ఉన్న బీసీలు15 మంది, 12 శాతం ఉన్న మైనారిటీలు ఏడు మంది మాత్రమే ఎన్నికల్లో గెలిచారు. అదే జనాభా దామాషా ప్రకారం వీరికి కూడ టికెట్లు ఇస్తే అధిక సంఖ్యలో గెలిచేవారు కదా అని అన్నారు. వీటన్నింటికీ తిలోదకాలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ,అధిక సంఖ్యలో గెలిచిన రెడ్లకు అనుకూలంగా ముఖ్యమంత్రి పదవి కట్టబెట్టాలని చూడటం గరియనీయమని ఆక్షేపించారు. ఎఐసిసి అధ్యక్షుడుగా దళిత వర్గానికి చెందిన ఖార్గే ఉన్న ,ఇక్కడ దళితున్ని ముఖ్యమంత్రి చేయలేకపోవడం అతని చేతగానితనానికి నిదర్శనమని చెప్పారు. 45 ఏళ్ల నుంచి దళితుడైన బట్టి విక్రమార్క కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తుంటే , కాదని నాలుగు సంవత్సరాల క్రితం పది పార్టీలు మారి పార్టీలో చేరిన రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని కాంగ్రెస్ అధినాయకత్వం భావిస్తుండడం అన్యాయమని వెల్లడించారు. ఇన్నాళ్లుగా తెలంగాణలో కాంగ్రెస్ బ్రతికిందే దళితుల వల్ల అనే విషయం అధినాయకులు గుర్తించుకోవాలని హెచ్చరించారు. కెసిఆర్ చేసిన మోసాన్ని కాంగ్రెస్ పార్టీ కూడా దళితులకు చేయవద్దని హితోపదేశం చేశారు. కనుక తెలంగాణకు దళితున్నే ముఖ్యమంత్రి చేయాలని నేతలు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సోషల్ జస్టిస్ ఫోరం కార్యదర్శి ఆర్ సుదర్శన్ నేత ,భారత క్రైస్తవ సంఘాల అధ్యక్షుడు భాస్కర్ ,రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దేవిరెడ్డికి వనస్థలిపురం బిఆర్ఎస్ శ్రేణుల శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఅభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తు ప్రజల మద్దతుతో మరోసారి ఎమ్మెల్యే గావిజయం సాధించిన దేవిరెడ్డి సుధీర్రెడ్డికి వనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. దిల్సుఖ్నగర్లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవిరెడ్డికి పుష్పగుచ్చాలు అందజేసిన బీఆర్ఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గంను అన్ని విధాలుగా అబివృద్ధి చేసిన ఎమ్మెల్యే సుధీర్రెడ్డి నేతృత్వంలో రాబోయే రోజుల్లో ఎల్బీనగర్ మరింత అబివృద్ధి సాధిస్తుందని ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు చింతల రవికుమార్, స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు కె. సంజయ్కుమార్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ లగ్గోని శ్రీధర్, నాయకులు గడల రాజునాయిా, గౌర్రెకంటి వెంకటేష్ తదితరులు పాల్గోన్నారు.

# దేవిరెడ్డికి అనిల్‌చౌదరి శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃసార్వత్రిక ఎన్నికలలో భాగంగా ఎల్బీనగర్ నియోజకవర్గం నుండి భారీ మెజారిటీతో గెలుపొందిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్రెడ్డికి గడ్డి అన్నారం మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కర్నాటి అనిల్చౌదరి శుబాకాంక్షలు తెలిపారు. దిల్సుఖ్నగర్లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవిరెడ్డిని కలిసిన అనిల్చౌదరి పుష్పగుచ్చాలు అందజేసి శుబాకాంక్షలు తెలిపారు. ఎల్బీనగర్ అంటే అభివృద్ధి అన్న రీతిలో నియోజకవర్గంలోని కాలనీలకు మౌళిక సదుపాయాలు కల్పించడంతో పాటు ప్రజాసమస్యల పరిష్కారంలో భాగంగా ఎల్బీనగర్లో ఫ్లై ఓవర్లు, స్కైవేలు, అండర్ పాస్‌లు నిర్మించి సులువైన రవాణా ప్రాంతంగా ఎల్బీనగర్ను తీర్చి దిద్దిన దేవిరెడ్డి నేతృత్వంలో రాబోయే రోజుల్లో ఎల్బీనగర్ మరింత అభివృద్ధి సాధిస్తుందని ఈ సందర్భంగా అనిల్చౌదరి ఆకాంక్షించారు.

## హైదరాబాద్ గోడి ఇండియాలో 31% వాటా పొందిన గ్రాఫైట్ ఇండియా

హైదరాబాద్, మేజర్ న్యూస్: గ్రాఫైట్ ఇండియా లిమిటెడ్, గ్రాఫైట్ ఎలక్ట్రోడ్లను ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా ఉత్పత్తి చేసే సంస్థల్లో ఒకటైన గ్రాఫైట్ ఇండియా లిమిటెడ్, నగదు పరిశీలనతో నిశ్చయాత్మక లావాదేవీలోకి ప్రవేశించింది. గోడి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (గోడి ఇండియా) యొక్క కంపల్సరీ కన్వర్టబుల్ ప్రిఫరెన్స్ షేర్లలో పెట్టుబడి కోసం రూ. 50 కోట్లతో కంపెనీలో 31% ఈక్విటీ వాటాను సొంతం చేసుకుంది.ప్రస్తుతం వెంచర్ క్యాపిటల్ ఫండ్ అయిన బ్లూ అశ్వ క్యాపిటల్ మద్దతుతో ఉన్న గోడి ఇండియా, ఎలక్ట్రిక్ వాహనాలు మరియు సూపర్ కెపాసిటర్ ఆధారిత శక్తి నిల్వ వ్యవస్థల కోసం స్థిరమైన బ్యాటరీల తయారీకి మద్దతుగా అధునాతన కెమిస్ట్రీలో నిమగ్నమై ఉంది. అధిక శక్తి సాంద్రత కలిగిన లిథియం-అయాన్ బ్యాటరీలతో పాటు, గోడి ఇండియా సోడియం అయాన్ మరియు సాలిడ్ స్టేట్ బ్యాటరీల వంటి అధునాతన సాంకేతికతలలో సాంకేతిక నైపుణ్యాన్ని అభివృాఎద్ధి చేసింది.ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలలో గణనీయమైన వృాఎద్ధి మరియు శక్తి నిల్వ వ్యవస్థలకు పెరుగుతున్న డిమాండ్ బ్యాటరీ సెల్లు మరియు సూపర్ కెపాసిటర్ల ఉత్పత్తికి ఆకర్షణీయమైన పరిశ్రమ డైనమిక్లను ఆధారం చేస్తున్నాయి. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవడానికి గోడి భారతదేశం వ్యూహాత్మకంగా ఉంది.గ్రానైట్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ అశుతోష్ దీక్షిత్★ మాట్లాడుతూ, అధునాతన బ్యాటరీ మరియు శక్తి నిల్వ వ్యవస్థల సాంకేతి కతలను విస్తరించే వ్యూహంలో భాగంగా, గోడి ఇండియాలో గ్రాఫైట్ ఇండియా యొక్క వ్యూహాత్మక పెట్టుబడిని ప్రకటించినందుకు మేము సంతోషిస్తున్నాము. భారతీయ మరియు ప్రపంచ మార్కెట్ల కోసం ఎలక్ట్రిక్ వాహనాలు మరియు వినియోగదారు ఎలక్ట్రానిక్స్ కోసం లిథియం అయాన్, సోడియం అయాన్ మరియు సాలిడ్-స్టేట్ బ్యాటరీల అభివృాఎద్ధికి గోడి ఇండియా నాయకత్వం వహిస్తోంది.గోడి ఇండియా వ్యవస్థాపకుడు మరియు డైరెక్టర్ మహేష్ గోడి మాట్లాడుతూ, సంవత్సరాలుగా, గోడి ఇండియా యొక్క అనుభవజ్ఞులైన శాస్త్రవేత్తలు తయారీ నిపుణుల బృాఎందం పర్యావరణ అనుకూల ప్రక్రియలను ఉపయోగించి అన్ని అవసరమైన బ్యాటరీ పదార్థాలు మరియు భాగాలను విజయవంతంగా అభివృాఎద్ధి చేసింది. మా బ్యాటరీ ఉత్పత్తి అప్లికేషన్లు అధిక వృాఎద్ధి, డైనమిక్ ఎలక్ట్రిక్ వాహనం మరియు వినియోగదారు ఎలక్ట్రానిక్స్ మార్కెట్లపై దృాఎష్టి సారించాయి. అదనంగా, ఆటో మొబైల్స్, రైళ్లు, టెలికాం టవర్లు మరియు పవర్ ట్రాన్స్మిషన్ గ్రిడ్లతో సహా పరిశ్రమల కోసం పునరుత్పత్తి శక్తి నిల్వ వ్యవస్థల విస్తృాఎత శ్రేణి కోసం గోడి ఇండియా సూపర్ కెపాసిటర్లను కూడా అభివృాఎద్ధి చేసింది. మా సామర్థ్యాలకు నిదర్శనంగా, కంపెనీ అంతర్గతంగా అభివృాఎద్ధి చేసిన ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీ సెల్ల కోసం భారతదేశపు మొట్టమొదటి బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ధృాఎవీకరణను పొందింది. మేము గ్రాఫైట్ ఇండియాతో ఈ వ్యూహాత్మక భాగ స్వామ్యాన్ని కార్బన్ ఎలక్ట్రోడ్ తయారీలో వారి దీర్ఘకాల నైపుణ్యం కోసం మాత్రమే కాకుండా, ఇతర సినర్జిస్టిక్ టెక్నాలజీలపై వారి దృాఎక్కోణాల కోసం కూడా స్వాగతిస్తున్నాము.

# డాక్టర్ వంశీకృష్ణకు రాజకీయ జీవితాన్నిచ్చిన అచ్చంపేట

**-ఎమ్మెల్యేగా గెలుపుతో ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెర -రికార్డు స్థాయిలో 49326 ఓట్లు- అచ్చంపేట చరిత్రలో అత్యధిక మెజార్టీతో గెలుపు**



లింగాల, మేజర్ న్యూస్: ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెరతీస్తూ డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అచ్చంపేట శాసనసభ్యులుగా ఎన్నికై తన కలను సహకారం చేసుకున్నారు. వైద్యుడిగా ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి 1999లో రాజకీయ అరంగేట్రం చేస్తూ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2004లో సిట్టింగ్ ఎమ్మెల్యే రాములు పై 20,665 ఓట్ల మెజారిటీతో గెలుపొందిన వంశీకృష్ణ తొలిసారిగా ఎమ్మెల్యే గా అయ్యారు. తర్వాత జరిగిన 2009,2014,2018 వరుస ఎన్నికల్లో ఓడిపోయిన ఆయన పట్టు విడవని విక్రమార్కుడిలా కాంగ్రెస్ పార్టీని వీడకుండా ప్రజల మధ్యనే ఉంటూనే 19 ఏళ్ల పాటు ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై అనేక ఉద్యమాలను చేపట్టారు. డాక్టర్ వంశీకృష్ణ రాజకీయ ప్రస్థానానికి నాందిగా నిలిచిన అచ్చంపేటలో వరుస పరాజయాలతో రాజకీయ ఉనికి ప్రశ్నార్థకంగా మారిన దశలో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఆయనను నల్లమల వాసులు అక్కున చేర్చుకుని ఆదరించి రెండవసారిగా ఎమ్మెల్యేగా గెలిపించి రాజకీయ జీవితాన్ని నిలబెట్టారు. 1962లో ఆవిర్భవించిన అచ్చంపేట ఎస్సీ నియోజకవర్గం నుండి 2018 వరకు జరిగిన 13 ఎన్నికల్లో 1994లో టిడిపికి చెందిన పోతుగంటి రాములు కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన కిరణ్ కుమార్ పై 46,171 ఓట్ల అత్యధిక మెజార్టీతో గెలుపొందిన రికార్డు 2023 ఎన్నికల్లో తుడిచిపెట్టుకొనిపోయింది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో సమీప ప్రత్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పై 49,326 ఓట్ల భారీ మెజార్టీతో డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గెలుపొంది అచ్చంపేట చరిత్రలో రికార్డ్ సృష్టించారు. నల్లమల అటవీ ప్రాంతంలోని అచ్చంపేట నియోజకవర్గం మొదటి నుంచి రాజకీయ పార్టీలకు అచ్చొచ్చిన అచ్చంపేటగా ప్రసిద్ధమైనదని నాడు కూడా నిరూపితమైంది ఒకసారి 2009 మినహా మిగతా అన్ని ఎన్నికల్లో ఇక్కడ ఎమ్మెల్యేగా గెలిచిన పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని సెంటిమెంటు 2023 మళ్లీ నిజమైంది. అచ్చంపేట నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ నుండి డాక్టర్ వంశీకృష్ణ ఎమ్మెల్యేగా గెలుపొందగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణమైన మెజార్టీతో అధికారం లోకి వచ్చింది. గతంలో అచ్చంపేట నుండి ఎన్నికై మంత్రులుగా రాష్ట్ర రాజకీయాలలో క్రియాశీలక పాత్ర పోషించారు. కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టుకొని నియోజకవర్గంలో పార్టీ ఉనికిని కాపాడుతూ వచ్చిన వంశీకృష్ణ ను మంత్రివర్గంలో చోటు కల్పించాలని సింగిల్ విండో మాజీ అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు శ్రీనివాసరావు, కొండలరావు మగ్దుంపూర్ ఉప సర్పంచ్ సుధాకర్ గౌడ్, సురాపురం తిరుపతయ్య తదితరులు కోరారు.ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ బయోడేటా:అభ్యర్థి: డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తండ్రి పేరు: బాలయ్యస్వగ్రామం: అమ్రాబాద్ మం డలం ఎల్మపల్లిభార్య: డాక్టర్ అనురాధ కుమారుడు: యశ్వంత్కూతురు: యుక్తా ముఖిపుట్టిన తేదీ: 12-09- 1966విద్యాభ్యాసం: 1982 పదవ తరగతి జడ్పీహెచ్ఎస్ అమ్రాబాద్,1982 -84 ఇంటర్మీడియట్, ప్రభుత్వ జూనియర్ కళాశాల అచ్చంపేట,1992 ఎంబిబిఎస్ ఉస్మానియా మెడికల్ కాలేజ్, 1997లో ఉస్మానియా మెడికల్ కళాశాలలో ఎంఎస్ జనరల్ సర్జన్ పూర్తి చేశారు. కొంతకాలం పాటు లింగాల పిహెచ్సి వైద్యుడిగా పనిచేశారు.హాబీలు: పాటలు వినడం, టెన్నిస్ ఆడడం, నవల్స్ చదవడంప్రత్యేక ఆసక్తి: నిరుపేద విద్యార్థులకు వైద్య విద్యకు సంబంధించిన సలహాలు సూచనలు, సౌకర్యాలను కల్పించడం తోపాటు వారి ఉన్నతికి తోడ్పాటు అందించడం. రాజకీయ ప్రస్థానం:1999లో ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయగా అప్పటి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి పి రాములు చేతిలో ఓటమిపాలయ్యారు. 2004లో జరిగిన ఎన్నికల్లో పి రాములు పై విజయం సాధించి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2009, 2014 ,2018లో వరస ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున బరిలో నిలిచి ఓడిపోయారు. 2019 ఫిబ్రవరి 7 న డిసిసి అధ్యక్షుడిగా నియమించగా ప్రస్తుత నాగర్కర్నూల్ జిల్లా డిసిసి అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తూ ఈ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు.

## ఎమ్మెల్యే విజయుడుకు అభినందనల వెల్లువ



మానవపాడు మేజర్ న్యూస్ : అలంపూర్ ఎమ్మెల్యేగా గెలుపొందిన విజేయుడుని మంగళవారం మానవపాడు మండల కేంద్రానికి చెందిన పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు కర్నూల్ పట్టణంలోని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి నివాసంలో ఎమ్మెల్యే విజేయుడుని కలిశారు.ఈ సందర్భంగా విజేయుడుకి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సన్మానించారు.ఎమ్మెల్యేని కలిసిన వారిలో చెందిన బీఆర్ఎస్ నాయకులు గొల్ల వెంకట్రాముడు, నారాయ ణరెడ్డి,చోటా,లక్ష్మన్న నాయుడు,శాలన్న,గోవిందు,పెద్ద గడ్డన్న,రాజు,తదితరులు ఉన్నారు.

## క్రికెట్ వాలీబాల్ కిట్ల పంపిణీ



అయిజ మేజర్ న్యూస్ : అయిజ మండలం వెంకటాపురం గ్రామంలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వాయిద పడిన ఆటల కిట్ల పంపిణీ నేడు ప్రారంభించారు. తెలంగాణలో ఎన్నికల కోడి తొలగించినందుకు కిట్ల పంపిణీ ప్రారంభించడం జరిగింది అని తెలిపారు, మంగళవారము గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర జరిగిన పంపిణీ కార్యక్రమం అనంతరం సర్పంచ్ తనయుడు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మాటలను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని కార్యక్రమం నిర్వహించేవారు అట్టి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంలో సహకరించిన ప్రజలకు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ ఆటో వస్తువులను సద్వినియోగం చేసుకొని రాష్ట్రస్థాయిలో దేశ స్థాయిలో రాణించాలని యువతీ యువకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు చిన్న తిమ్మన్న పంచాయతీ సెక్రెటరీ వీరేష్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇవ్వాలి



మక్తల్,రూరల్ మేజర్ న్యూస్: మక్తల్ నియోజకవర్గంలోని అన్ని సామాజిక వర్గాల మద్దతుతో, ఆశీర్వా దంతో మఖ్తల్ శాసనసభ్యులుగా వాకిటి శ్రీహరి గెలుపు చారిత్రాత్మకం అని కావున అధిష్టానం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని శ్రీహరికి మంత్రి పదవిని ఇవ్వాలని మక్తల్ పట్టణం మూడవ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువ నాయకులు ఒక ప్రకటనలో విన్నవించారు. క్లిష్ట పరిస్థితుల్లో కూడా పార్టీకి నీడలాగా, విధేయుడుగా ఉంటూ, నియోజకవర్గంలో పార్టీ క్యాడర్ను కాపాడుకుంటూ, ఎటువంటి సామాజిక సమస్యలు దృష్టికి వచ్చిన వెంటనే పార్టీ పరంగా స్పందించడంలో ముందుంటు, ప్రజలో ఉంటూ, పోరాటాని కొనసాగిస్తూ, అందరి మన్ననాలు పొందుతూ అధిష్టానం ఇచ్చిన ఒక అవకాశాన్ని, తనపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా, అందరి సహకారంతో శాసనసభ్యులుగా విజయాన్ని సాధించి కాంగ్రెస్ పార్టీకి నియోజకవర్గంలో గట్టి పునాదులు వేశారు అనడంలో ఎలాంటి సందేహం లేదు.ఈ విజయం మఖ్తల్ నియోజకవర్గ ప్రజల అందరిదని,చారిత్రక విజయంతో మఖ్తల్ నియోజకవర్గంలో నూతన శకం ఆరంభం అయ్యిందని బడుగు బలహీన వర్గాల (ముదిరాజ్) సామాజిక వర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇవ్వడంతో నారాయణపేట జిల్లాలో ఇంకా పార్టీ బలోపేతంగా అవుతుందని, రాబోయే పార్లమెంట్ ఎలక్షన్, స్థానిక ఎలక్షన్స్ మొదలైన వాటిలో కాంగ్రెస్ జైత్రయాత్ర ఇలాగే కొనసాగుతుందనీ వాళ్లు ఆకాంక్షించారు.అంతేగాకుండా మఖ్తల్ నియోజకవర్గం కర్నాటక సరిహద్దులో ఉండి, అభివృద్ధికి ఆమడదూరంలో నిలిచిందని, క్రిష్ణానది వంద కిలోమీటర్లు పారుతున్నా ఇక్కడ పొలాలు ఇంకా పచ్చగా మారలేదనీ, హైవే, రైల్వే సదుపాయం ఉన్నా వాటి కనెక్టివిటీ మరింత పెరగాల్సిన అవసరం ఉందనీ,పరిశ్రమలు లేక ఉపాధి కరువైందని, ఈ ప్రాంతం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన బహుజన ముద్దుబిడ్డ వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.కాంగ్రెస్ అధిష్టానం ఈ దిశగా ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పుట్ట చెన్నప్ప, జుట్ల వెంకటేష్, మ్యతరి శిరియాల్, జుట్ల ఆనంద్ ,జుట్ల వెంకటపతి రాజు, బ్యాగారి సురేష్ ,పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు.



నవాబ్ పేట మేజర్ న్యూస్ : నవాబుపేట మండల కేంద్రములో సీనియర్ సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలోవృద్ధులకు హెల్త్ క్యాంపు నిర్వహించారు.ఈ సందర్భంగా అబ్దుల్ లతీఫ్ అధ్యక్షతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది వయోవృద్ధుల ఆరోగ్య వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.తమ కుటుంబ సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం కొండాపురం హనుమయ్య భగవద్గీత ఆధ్యాత్మిక చింతన క్లుప్తంగా వివరించారు .ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేశ్వర అప్ప మాట్లాడుతూ వయవృద్ధుల ఆరోగ్యం పట్ల తీసుకునే ఆహారాల అలవాట్లను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ ఫోరమ్ అధ్యక్షుడు చిగుళ్లపల్లి నర్సింలు ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ వివో ఆనందం పండరీనాథ్ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## చాగాపురం గ్రామంలో ప్రపంచ మృత్తిక దినోత్సవం






ఇటిక్యాల మేజర్ న్యూస్ : జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం చాగాపురం గ్రామంలో రైతు వేదిక నందు ప్రపంచ మృత్తిక దినోత్సవం పురస్కరించుకొని అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి భరత సింహా మాట్లాడుతూపంచభూతాల్లో ఒకటైన భూమి లేకపోతే.. ఈ ప్రపంచమే లేనట్లు. సకల జీవరాశి మనుగడకీ భూమి కీలకం. కానీ వాతావరణ మార్పులు, భూతాపం, కాలుష్యం.. మన భూమినీ, నేలనూ నానాటికీ పనికిరాకుండా చేస్తున్నాయి. 2002లో అంతర్జాతీయ సాయిల్ సైన్సెస్ యూనియన్ (%×ఖూా%).. డిసెంబర్ 5న నేల దినోత్సవం జరిపేందుకు తీర్మానం చేసింది. అలా ఇది మొదలైంది.2015 సంవత్సరాన్ని అంతర్జాతీయ నేలల సంవత్సరంగా ప్రకటించారు. నేలను కాపాడకపోతే.. చెట్లు పెరగవనీ.. పంటలు పండవనే విషయాన్ని గుర్తు చేస్తున్నారు.ప్రస్తుతం భూమి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రోజూ లక్షల టన్నుల చెత్త భూమిపై పేరుకుపోతోంది. ప్లాస్టిక్ వాడకం భూమికి హానికరంగా మారింది. డ్రైనేజీ, మురుగు నీరంతా సముద్రాల్లో కలుస్తూ.. వాటిని కాలుష్యం చేస్తున్నాయి. అంతటా ఇదే పరిస్థితి. దీని వల్ల నేలలో సహజ సారం దెబ్బతింటోంది. పంటల దిగుబడి బాగా తగ్గింది. దిగుబడిని పెంచేందుకు ఎరువుల వాడకం విపరీతంగా పెరిగింది. దీని వల్ల భూమి సారహీనం అవుతోంది.ఇలాంటి రోజు వచ్చినప్పుడు మనం విచారం వ్యక్తం చేస్తాం. మర్నాడు మళ్లీ మామూలే. రోజువారీ పనుల్లో పడి మనం భూమిని కాపాడాలనే అంశాన్ని మర్చిపోతాం. అందుకే పరిస్థితులు మారట్లేదు. ప్రతి ఒక్కరం ఎంతో కొంత ప్రయత్నించడం ద్వారా భూమికి జరిగే నష్టాన్ని కొంతైనా తగ్గించవచ్చంటున్నారు భూగర్భ శాస్త్రవేత్తలు. సంప్రదాయపద్ధతుల్లో పంటలు పండించాలని కోరుతున్నారు. నీటి వృథాను తగ్గించుకోవాలని సూచిస్తున్నారు. అడవుల పెంపకం ద్వారా భూసారం పెరుగుతుందని చెబుతున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటమి నాకు నియోజకవర్గ బాధ్యతను పెంచింది



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన తరుణంలో తన గెలువు కోసం కష్టపడిన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు ఖైరతాబాద్ కాంగ్రెస్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే విజయారెడ్డి కార్యకర్తలకు అందరికి కృాఎతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నియోజక వర్గంలోని పార్టీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎలాంటి ప్రలోభాలకు తలొగ్గని, కాంగ్రెస్ పార్టీనే నమ్ము కున్న నాయకులు, కార్యకర్తలు తన వెంట ఉన్నారని అన్నారు. వారంతా కూడా తాను గెలవాలనే ధృాఎడ సంకల్పంతో పనిచేసారని అన్నారు. అలాగే ఖైరతాబాద్ నియోజక వర్గంలో పీజేర్ అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున తనకు మద్దతు తెలుపుతూ ఓటు వేసారని అన్నారు. తద్వారా బిఆర్ఎస్, బిజెపి కి పార్టీల అభ్యర్థులకు గట్టిపోటీ ఇస్తూ నలభైఏడు వేల ఓట్లు సాధించి రెండో స్థానంలో నిలిచాను అని అన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో పీజేర్ చేసిన సేవలను గుర్తిస్తూ, నియోజకవర్గ ఆడపడుచుగా నియోజకవర్గ ప్రజలు తనను ఆదరించడంతో గ్రేటర్ హైదరాబాద్ లో ఏ నియోజకవర్గంలో ఏ పార్టీకి రానంత మెజార్టీ తను సాధించగలిగానని విజయారెడ్డి అన్నారు. ఓటుతో తనను ఆదరించిన ప్రతి ఒక్కరికి కృాఎతజ్ఞతలు తెలిపారు. అలాగే రాజకీయ నాయకులు ఎల్లప్పుడు వాళ్ల వెంట ఉన్న నాయకులను, కార్యకర్తలను నమ్ముకోవాలని అన్నారు.నాయకులను, కార్యకర్తలను నమ్ముకోలేని వారే ఎన్నికల సమయంలో సొంత మను షలను రంగంలోకి దింపుతారని, డబ్బు ప్రవాహాన్ని వాడుతూ ఇతర ప్రలోభాలకు గురిచేసి గెలుస్తారని విజయారెడ్డి ఆరోపించారు. తనకు తన కార్యకర్తలపై పూర్తి నమ్మకం ఉండడంతోనే తన కార్యకర్తల సహకారంతో ప్రజల అభిమానంతో ఎన్నికలలో ప్రత్యర్థికి గట్టిపోటీ ఇస్తూ రెండవస్థానం సాధించగలిగానని అన్నారు. మరి కొన్ని రోజులలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు కానున్న నేపథ్యంలో, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసే ప్రతి సంక్షేమ పథకాన్ని నియోజకవర్గ ప్రజలకు అందేలా చూస్తానని అన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో, ప్రభుత్వ సహకారంతో నియోజకవర్గ అభివృాఎద్ధి పాటుపడుతానని విజయారెడ్డి అన్నారు.

# అభిమాన నాయకుడికి అభినందనల వెల్లువ







జీడిమెట్ల మేజర్ న్యూస్ : పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తమ అభిమాన నాయకుడు ఎమ్మెల్యే కె.పి. వివేకానందను అభినందనలతో ముంచెత్తేశారు. ప్రజా నాయకుడు, అభివృాఎద్ధి ప్రధాత, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద గెలుపుతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని టిఆర్ఎస్ శ్రేణులు, అభిమానుల్లో గత రెండు రోజులుగా పండగ వాతావరణం నెలకొంది. మంగళవారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విజయోత్సవ వేడుకల్లో పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శాలువాలు కప్పి బొకేలు అందజేస్తూ, మిఠాయిలు తినిపించుకుంటూ ఎమ్మెల్యే కేపీ వివేకానందకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఏ నాయకుడికి ఇవ్వని అపూర్వ మెజార్టీని అందించి నన్ను ఆశీర్వదించారని, రానున్న ఐదేళ్ల కాలంలో మరిన్ని అభివృాఎద్ధి పనులు చేసుకుంటూ నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. నాకు ఇంతటి భారీ మెజార్టీని అందించిన కుత్బుల్లాపూర్ ప్రజల రుణం జన్మలో తీర్చుకోలేనిదన్నారు. ఈ విజయోత్సవ వేడుకల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కేపీ వివేకానంద గెలుపుకు కారణమైన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు : మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మరో మారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగిరింది. కేపీ వివేకానంద వైపు ప్రజలు మక్కువ చూపారు. గెలుపుకు కారణమైన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృాఎతజ్ఞతలు తెలియజేసారు. ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన నాయకులుకు కూడా మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి కృాఎతజ్ఞతలు తెలియజేశారు. మంగళవారం 12వ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద గెలుపునకు సంతోషిస్తూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి, స్థానిక డివిజన్ అధ్యక్షులు, అనుబంధ కమిటీల ముఖ్య సభ్యులు, నాయకులు, యువ నాయకులు, స్థానిక డివిజన్ ఆయా కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.



కాప్రా, మేజర్‌న్యూస్ : ఉప్పల్ నియోజకవర్గ నూతన శాసనసభ్యునిగా ఎన్నికైన బండారి లక్ష్మారెడ్డి ని మంగళవారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన ప్రముఖ వైద్యులు డాక్టర్ తుమ్మల దుర్గాప్రసాద్, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నల్లూరి ప్రసాద్, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు. కొండబాల పద్మారావులు కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండారు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం సమగ్ర అభివృాఎద్ధి సాధిస్తుందని తెలిపారు. నిత్యం పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న లక్ష్మారెడ్డి మరిన్ని సేవా కార్యక్రమాలతో పాటు అభివృాఎద్ధి పనులు చేపడతారని తెలిపారు. కుల మతాలు, ప్రాంతాలకతీతంగా అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పద్మావతి కాలనీలో కార్తీక వనభోజనాలు



ఖైరతాబాద్ మేజర్ న్యూస్:ఖైరతాబాద్ నియోజకవర్గంలోని పద్మావతి కాలనీ లో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని పద్మావతి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నిర్వహించిన రుదభ్రిషేకం మరియు వనభోజన కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ పి విజయ రెడ్డి కార్పొరేటర్ ఖైరతాబాద్ డివిజన్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సురేఖ , ప్రభాకర్ రావు, మోహన్ రావు , పద్మజ , సరళ తదితరులు పాల్గొన్నారు.

## మాగంటి హ్యాట్రిక్ విజయంతో శ్రీశైలంలో మొక్కు చెల్లించుకున్న కార్పొరేటర్ దేదీప్య విజయ్



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా మాగంటి గోపీనాథ్ హ్యాట్రిక్ విజయం సాధించిన సందర్భంగా వెంగళరావునగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య విజయ్ శ్రీశైల క్షేత్రంలో తన మొక్కును చెల్లించుకున్నారు. ఆమె తన భర్త విజయ్ ముదిరాజ్‌తో కలిసి శ్రీశైలం వెళ్లి మొక్కు తీర్చుకున్నారు. మాగంటి గోపీనాథ్ చేసిన అభివృద్ధి పనులే ఆయనను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాయని, ఎమ్మెల్యే గెలుపుకోసం కార్యకర్తలు ఎంతో కృషి చేశారని, వారందరికీ ఆమె ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే వివేకానంద గౌడ్‌కు అభినందనలు తెలిపిన సగర సంఘం నాయకులు



కొంపల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలోని కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నుండి రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో మూడవసారి విజయం సాధించిన ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ ను మంగళవారం సగర సంగం అధ్యక్షులు ఆర్కే దయాసాగర్ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట సగర సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ అభివృాఎద్ధి విషయంలో రాజీ పడకుండా సమస్యల పరిష్కారంలో ముందు వరుసలో ఉంటున్న వివేకానంద గౌడ్ హ్యాట్రిక్ కొట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సగర సంగం రాష్ట్ర సగర ఆత్మగౌరవ భవన్ ట్రస్ట్ చైర్మన్ ఆస్కానీ మారుతి సాగర్, జగద్గిరిగుట్ట సగర సంగం ప్రధాన కార్యదర్శి ఆస్కానీ శ్రీనివాస్ సాగర్, నాయకులు ఏ.కొండయ్య సాగర్, ఏం రామకృాఎష్ణ సాగర్, జి. సత్తెన్నసాగర్, డి. శ్రీరాములు సాగర్, వెంకటరమణ సాగర్, ఆంజనేయులు సాగర్, కృాఎష్ణ సాగర్, వెంకటేష్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి క్యూఎస్ఐ - గౌజ్ డైమండ్ రేటింగ్ సాధించిన విఎన్ఆర్ విజెఐఈటి









నిజాంపేట్ మేజర్ న్యూస్ : విఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇనిస్ట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో క్యూఎస్ఐ – గౌజ్ సంస్థ ద్వారా సమగ్ర స్థానంలో డైమండ్ రేటింగ్ ని సాధించింది. ఇటీవల రాజస్థాన్లోని జైపూర్ నగరంలో జరిగిన క్యూఎస్ఐ – గౌజ్ ఇండియా అకాడమిక్ ఫోరం జాతీయస్థాయి కార్యక్ర మంలో క్యూఎస్ఐ – గౌజ్ సంస్థ సీఈఓ డాక్టర్ అశ్విన్ ఫెర్నాండెజ్, సిఓఓ రవీన్ నాయక్ చేతుల మీదుగా విఎన్ఆర్ విజెఐఈటికి గుర్తింపు పత్రాన్ని అందజేశారు. విజ్ఞాన జ్యోతి సంస్థ ప్రధాన కార్యదర్శి జాస్తి సేసగిరి రావుతో సహా విఎన్ఆర్ విజెఐ ఈటిలోని పిఏఏసి విభాగ పర్యవేక్షకులు డాక్టర్ బి రవి కుమార్, క్యూఎస్ రేటింగ్ సమన్వయకర్త డాక్టర్ ఎల్ వి రజిని కుమారి ఈ సర్టిఫికెట్ ని అందుకు న్నారు. కళాశాల ప్రధానోపాకులు డాక్టర్ సిడి నాయుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నుంచి 2019 – 22 కాలానికి గాను డైమండ్ రేటింగ్ పొందిన ఏకైక ప్రైవేట్ ఇంజనీరింగ్ విద్యా సంస్థగా ఉన్న విఎన్ఆర్ విజెఐఈటి రెండవసారి కూడా రాష్ట్రం నుంచి ఏకైక డైమండ్ సంస్థగా గుర్తింపును సాధించినందుకు సంతోషంగా ఉందన్నారు. 2020 సంవత్సరంలో క్యూఎస్ఐ – గౌజ్ సంస్థ నుంచి తమ కళాశాల ఈ – లీడ్ గుర్తిం పును కూడా పొందిం దన్నారు. బి చెన్నకేశవరావు ఈ సందర్భంగా మాట్లా డుతూ విఎన్ఆర్ విజెఐఈటి గుర్తింపు స్థిరంగా సాధించడానికి సహకరించిన వారందరికీ కృాఎతజ్ఞతలు తెలిపారు. ఇప్పుడు సాధించిన ఈ సమగ్ర డైమండ్ గుర్తింపు 2023 – 25 కాలానికి వర్తించ నున్నదని ప్లానింగ్, అప్రూవల్స్, అక్రిడిటేషన్స్, సర్టిఫికేషన్స్ (పిఏఏసి) విభాగాధిపతి డాక్టర్ రవికుమార్ వివరించారు. క్యూఎస్ రేటింగ్ సమన్వయకర్త రజని కుమారి మాట్లాడుతూ క్యూఎస్ఐ – గౌజ్ సంస్థ విఎన్ఆర్ విజెఐఈటిలోని స్థూలంగా ఏడు మౌలిక విషయాల్లోనే కాక అదనంగా రెండు ప్రత్యేక విషయాలను తమ సంస్థ ప్రగతిని పరిశీలించి ఈ రేటింగ్ కట్టబెట్టిందన్నారు. త్వరలో తమ సంస్థ పూర్తి స్థాయిలో ప్లాటినం రేటింగ్ అని సాధించగలరని విజ్ఞాన జ్యోతి ప్రధాన కార్యదర్శి శేషగిరిరావు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యే గాంధీకి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి దంపతులు







మియాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీతో మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొంది హ్యాట్రిక్ విజయం సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ని వివేకానంద నగర్ లోని ఆయన నివాసంలో చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పలు కాలనీల అసోసియేషన్ సభ్యులు తదితరులు కలిసి ఎమ్మెల్యే గాంధీకి అభినందనలు తెలిపారు.

# ఐఐఎఫ్ఎల్ సమస్తా రూ. బాండ్ల ద్వారా 1,000 కోట్లు సమీకరణ

హైదరాబాద్,మేజర్ న్యూస్ : భారతదేశంలోని అతిపెద్ద నాన్–బ్యాంకింగ్ మైక్రోఫైనాన్స్ కంపెనీలలో (–) ఒకటైన ఐఐఎఫ్ఎల్ సమస్తా ఫైనాన్స్, వ్యాపార వృాఎద్ధి మూలధన వృాఎద్ధి కోసం తన తొలి పబ్లిక్ ఇష్యూ సెక్యూర్డ్ బాండ్ల ద్వారా రూ. 1,000 కోట్ల వరకు సమీకరించనుంది. బాండ్లు 10.50% వరకు మరియు అధిక స్థాయి భద్రతను అందిస్తాయి. ఇష్యూ సోమవారం, డిసెంబర్ 4, 2023న ప్రారంభించబడింది శుక్రవారం, డిసెంబర్ 15, 2023న ముగుస్తుంది. ఐఐఎఫ్ఎల్ సమస్తా అనేది ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్లో ఒక భాగం, ఇది రూ. 73,066 కోట్ల నిర్వహణలో ఉన్న రుణ ఆస్తులతో భారతదేశంలో అతిపెద్ద రిటైల్–కేంద్రకృాఎత లలో ఒకటి. ఐఐఎఫ్ఎల్ సమస్తా ఫైనాన్స్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ అనంత కుమార్ మాట్లాడుతూ, ఐఐఎఫ్ఎల్ సమస్తా ఫైనాన్స్ సుమారు 1,500




శాఖల ద్వారా భారతదేశం అంతటా బలమైన భౌతిక ఉనికిని కలిగి ఉంది. సేకరించిన నిధులు అటువంటి కస్టమర్ల నుండి క్రెడిట్ డిమాండ్ను తీర్చడానికి మరియు వ్యాపార వృాఎద్ధిని పెంచడానికి ఉపయోగించబడతాయి. ఐఐఎఫ్ ఎల్ సమస్తా ఫైనాన్స్, వ్యవసాయదారులు, వ్యవ సాయ కార్మికులు, కూరగాయలు మరియు పూల వ్యాపారులు, వస్త్ర వ్యాపారులు, టైలర్లు, హస్తకళాకారులు, అలాగే కుటుంబ సభ్యులతో సహా సమాజంలోని బ్యాంకు లేని వర్గాల నుండి సభ్యులుగా నమోదు చేయబడిన మరియు జాయింట్ లయబిలిటీ గ్రూప్గా నిర్వహించబడిన మహిళలకు వినూత్నమైన సరసమైన ఆర్థిక ఉత్పత్తులను అందిస్తుంది. భారతదేశంలోని గ్రామీణ, సెమీ అర్బన్ మరియు పట్టణ ప్రాంతాలలో పారిశ్రామిక కార్మికులు. ఇష్యూకి లీడ్ మేనేజర్లు ఫైనాన్షియల్ లిమిటెడ్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్ లిమిటెడ్, నువామా వెల్త్ మేనేజ్మెంట్ లిమిటెడ్ ట్రస్ట్ ఇన్వెస్ట్మెంట్ అడ్వైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్. పెట్టుబడిదారులకు లిక్విడిటీని అందించడానికి ్రాలు లిమిటెడ్ నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ()లో జాబితా చేయబడతాయి.

# చిలకలగూడాలో పరిమితులు మించి నిర్మాణం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి చిలకలగూఏడా మెన్ రోడ్డును ఆనుకొని ఉన్న పెట్రోల్ బంక్ పక్కనే పరిమితులు మించి నిర్మాణం కొనసాగిస్తున్నారని అధికారులకు ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులు ఈ నిర్మాణాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# సీతాఫల్మండి డివిజన్లో పరిమితులు లేని సెల్లార్ తవ్వకాలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు అడ్డు లేకుండాపోయింది. ఎక్కడ చూసినా పరిమితులు లేని నిర్మాణాలు లేకుంటే పరిమితులు లేని సెల్లార్లు. ముఖ్యంగా శ్రీదేవి నర్సింగ్ హోమ్ దగ్గర తెలంగాణ కో ఆపరేటివ్ బ్యాంకు పక్కనే పరిమితులు లేని సెల్లార్ తవ్వకాలు నిర్మిస్తున్నారు అని స్థానికులు ఫిర్యాదు చేస్తున్నారు. బౌద్ధనగర్ డివిజన్లో రోడ్డు పక్కనే సెల్లార్ తవ్వకాలను ఆపిన అధికారులు ఎందుకు సీతాఫలమండి డివిజన్లో సెల్లార్ తవ్వకాలను ఆపడం లేదని స్థానికులు అధికారులకు తెలియకుండానే తవ్వకాలు జరుగుతున్నాయా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి అనుమతులు లేని తవ్వకాలను ఆపివేయాలని స్థానికులు కోరుతున్నారు.

# హ్యాట్రిక్ సాధించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి అభినందనల వెల్లువ











శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : హ్యాట్రిక్ విజయం సాధించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి అభినందనలు,శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గ తెరాస కార్యకర్తలు,నాయకులు తరలి వచ్చారు.వివేకానంద నగర్ లోని ఆయన నివాసంలో పార్టీ శ్రేణులు,పలు కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు శుభాకా ంక్షలు తెలిపారు. శేరిలింగంపల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు రాజు యాదవ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ముదిరాజ్,హఫీజ్ పెట్ డివిజన్ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్, అరెకపూడి గాంధీని శాలువాతో సత్కరించి,స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కురుమయ్య దర్శనం..సర్వపాపహరణం..





చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ : కొలిచిన వారికి కొంగుబంగారం, పల్లెజనుల ఆరాధ్య దైవంగా కొలవబడుతున్న శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. కురుమయ్యను దర్శించుకుంటే సర్వ పాపాలు తొలగుతాయని భక్తుల విశ్వాసం . కురుమయ్య కొండకు భక్తుల తాకిడి అధికమైంది. కొండ దిగువ నుంచి స్వామివారి సన్నిధి వరకు క్యూలైన్లలో బారులు తీరి స్వామివారిని మంగళ వారం దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారి పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకుంటే సకల శుభాలు కలుగుతాయని పల్లెజనుల నమ్మకం. స్వామివారికి దాసంగాలతో భక్తులు మొక్కులు సమర్పించారు. స్వామివారి దర్శనం అనంతరం జాతరమైదానంలోని వ్యాపార సముదాయాలు యాత్రికులు భక్తులతో కురుమూర్తి కొండ పులకరించింది.

శ్రీ కురుమూర్తి స్వామి రెండవ, హుండీ లెక్కింపు

రూ,27,47,855 ల ఆదాయం గతనెల 19 న అంగరంగ వైభవంగా ప్రారంభమైన శ్రీ కురుమూర్తి బ్రహ్మోత్సవాల్లో భాగంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని మొక్కుల రూపేనా హుండీలో వేసిన కానుకలను మంగళ వారం దేవస్థానం ఈవో మదనేశ్వర్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి దేవస్థానం ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాసులు సమక్షంలో రెండవ హుండీ నీ లెక్కించడం జరిగింది రూ,27,47,885 ల ఆదాయము, మొదటి హుండీ లెక్కింపు రూ 20, 69, 0 89లు, రెండు హుండీలు కలిపి మొత్తము దేవాలయానికి రూ, 48, 16, 974ల ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాలకమండలి,సభ్యులు వడ్డేమాన్ నాగరాజు వెంకటేశ్వర్ రెడ్డి ఆలయ అర్చకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కరాటే పోటీలో కేజీబీవీ విద్యార్థుల ప్రతిభ

## - విద్యార్థులను అభినందించిన పాఠశాల ఉపాధ్యాయ బృందం



అల్లంపూర్ మేజర్ న్యూస్: కరాటే పోటీల్లో గెలుపొంది ప్రతిభ కనబరిచిన అల్లంపూర్ కేజీబీవీ విద్యార్థులను కేజీబీవీ ఎస్ఓ కృష్ణవేణి ఉపాధ్యాయులు అభినందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూల్ లోని జరిగిన సౌత్ ఇండియన్ మయూర్ కప్ పోటీలలో 11 మంది బాలికలు ప్రతిభను చాటారు. ఇందులో బంగారు పతకాలు నలుగురు, రజక పథకం ఒకరు, కాం ష పథకాలు ఆరుగురు ప్రశంస పత్రాలు సాధించారు. బంగారు పథకాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులైన జి లావణ్య 9వ తరగతి, బి సావిత్రి ఏడవ తరగతి, బి స్వాతి ఏడవ తరగతి, ప్రత్యూష ఎనిమిదవ తరగతి, రజిత పథకాలలో సాధించిన విద్యార్థులు, ఏ శ్రావణి 8వ తరగతి, కాం ష పథకాలలో సాధించిన విద్యార్థులు కె సి వైష్ణవి ఏడవ తరగతి, ఎస్ ఆశ్రిత ఏడవ తరగతి, జి గౌతమి ఏడవ తరగతి, ఈ సౌమ్య ఏడవ తరగతి, జి హేమలత ఏడవ తరగతి, హెచ్ శోభా ఎనిమిదో తరగతి విద్యార్థులను కేజీబీవీ పాఠశాల ఎస్ఓ, కృష్ణవేణి ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. ఇంకా ముందు ముందు జాతీయ స్థాయిలో కూడా ఇలాంటి ప్రతిభ కనబరిచి అల్లంపూర్ కేజీబీవీ పాఠశాలకు రాష్ట్రం జాతీయస్థాయిలో మంచి గుర్తింపు తీసుకురావాలని వారు అభినందించారు. తోటి కేజీబీవీ పాఠశాల విద్యార్థులు కూడా కరాటే పోటీలలో గెలుపొందిన విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని పోటీలతోపాటు చదువులో కూడా మంచి గుర్తింపు తీసుకువచ్చి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు విశ్వ కృష్ణవేణి సూచించారు.



# సీఎం పదవికి అత్యంత సమర్థుడు రేవంత్ రెడ్డి

## -కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గోనెల రమేష్
## -సీఎంగా రేవంత్ రెడ్డిని ప్రకటించడం పట్ల హర్షం



రాజాపూర్, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డికి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పార్టీ హై కమాండ్ ఎంపిక చేయడం హర్షణీయమని రాజపూర్ మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గోనెల రమేష్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ప్రజాకర్షణ గల నేత రేవంత్ రెడ్డి అని, అలాంటి నాయకుడికి సీఎం బాధ్యతలు అప్పగించిన అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ పార్టీ దీర్ఘ దృష్టితో ముందుకెళ్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలతో పాటు ప్రజల యొక్క సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్తుందని గోనెల రమేష్ పేర్కొన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో అన్నీ మండలాలు కొత్త పుంతలో పురోగతినిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# జాతీయస్థాయికి ఎంపికైన వెన్న చర్ల విద్యార్థిని శివమణి



నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రస్థాయి 31 వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ పోటీలు 2023 బేగంపేట లోని సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్ లో నిర్వహించారు, వివిధ జిల్లాలనుంచి 132 చిల్డ్రన్ సైన్స్ ప్రాజెక్ట్స్ ఈ పోటీలో పాల్గొన్నాయి. వీటిలో జాతీయ స్థాయి కి కేవలం 13 ప్రాజెక్టులు ఎంపిక చేశారు. మన నాగర్ కర్నూల్ జిల్లా నుండి %గ్లానూ% వెన్న చేర్ల పాఠశాల విద్యార్థిని శివమణి అనే విద్యార్థిని రూపొందించిన ఆవు బూడిద మరియు ఔషధ గుణాలు కలిగిన మొక్కల బూడిదతో ధాన్యం నిల్వ సామర్థ్యం మరియు కూరగాయల నిల్వ సామర్థ్యాన్ని పెంపొందించడం అనే ప్రాజెక్టు జాతీయ స్థాయికి ఎంపికైంది. గైడ్ టీచర్ శ్రీ టి. రాజశేఖర్ రావు ఆధ్వర్యంలో చేసిన ప్రాజెక్ట్ జాతీయ స్థాయి కి ఎంపిక అవడం చాలా గొప్ప విషయ%శీ% ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గైడ్ టీచర్ రాజశేఖర్ ని జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డిని మరియు రాష్ట్రస్థాయిలో పాల్గొన్న విద్యార్థులను గైడ్ టీచర్లను జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజు అభినందించారు. ఈ ప్రాజెక్ట్ జాతీయ స్థాయి కి ఎంపిక కావడం పై జిల్లా విద్యా శాఖాధికారి శ్రీ గోవింద రాజులు అభినందించారు.. గతంలో కూడా ఇదే పాఠశాల నుంచి అంతర్జాతీయ సైన్స్ ఫెయిర్లో బంగారు పతకం కూడా సాధించడం జరిగిందని తెలిపారు.

# సూర్యచంద్ర ఫౌండేషన్ వ్యవస్థాపకులు సంగిరెడ్డి సూర్యమోహన్ రెడ్డి ఆర్థిక సహాయం



మరికల్ మేజర్ న్యూస్ : మరికల్ మండల కేంద్రంలోని పటేల్ రోడ్ కాలనీలో మురళి కూరగాయలు అమ్ముతూ జీవనం సాగించేవాడు. మంగళవారం అనారోగ్యంతో మరణించడం జరిగింది. కడు పేద కుటుంబం కావడం చేత వీరికి మంటి ఖర్చుల నిమిత్తం మరికల్ పట్టణానికి చెందిన సూర్యచంద్ర పౌండేషన్ ద్వారా సూర్యమోహన్ రెడ్డి 10,000 పదివేల రూపాయలు ఆర్థిక సహాయం మురళీ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు వీరన్న, గొల్ల కృష్ణయ్య , హరీష్ కుమార్ రామకృష్ణ, రాఘవేందర్, ఆంజనేయులు, జంగిడి రవి, శ్రీకాంత్ రెడ్డి, మొగిలి మరికల్ యువక మండలి అధ్యక్షులు పి.రవికిరణ్ పటేల్ రోడ్డు యువకులు తదితరులు పాల్గొన్నారు.

23